
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 343 | హైదరాబాద్ | బుధవారం | 28 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు

**- 5 నెలల ఉత్కంఠకు తెర..**

**తెలంగాణ వీణ/హైదరాబాద్/ఢిల్లీ,ఆగస్టు 27 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి.. మార్చి 16నుంచి తిహార్ జైలులో ఉన్న కవిత బెయిల్‌పై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానంలో సుదీర్ఘ విచారణ జరిగింది. కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిర్వహించింది. ఢిల్లీ లిక్కర్ కేసు విజయ్ నాయర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడటంతో కవిత బెయిల్ పిటిషన్ కేసు ఏమవుతుందోనన్న ఆందోళన బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొంది. ఎట్టకేలకు బెయిల్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కవిత 5 నెలలు జైలులో ఉన్నారు.



- హెల్త్, రేషన్ కార్డుల కోసం వివరాల సేకరణ
- ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారీకి నిర్ణయం
- గోషామహల్‌లో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం
- సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

# సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన సభలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27 :** సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసేందుకు ఈసారి ప్రజాపాలన కార్యక్రమం చేపడుతామని చెప్పారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.సచివాలయంలో ముఖ్యమంత్రి , మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి నేడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ వివరాలు 2లో

## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

### ఘనంగా స్వాగతించిన ఆలయ అధికారులు



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట,ఆగస్టు 27 :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం యాదాద్రి ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నారసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత గవర్నర్‌కు ఆలయ అర్చకులు వేదాశీర్వ చనం అందించగా, అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివరాలు 2లో

## తెలంగాణకు వాతావరణ శాఖ భారీ హెచ్చరిక


2లో

## రాజముద్రనే మార్చేస్తారా...?

### ఇది అధికారికమా..అనధికారికమా వరంగల్ ఫ్లెక్సీపై కెటిఆర్ ఆగ్రహం



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27 :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ రాజముద్రను మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇది అధికారిక నిర్ణయమా లేక అనధికార నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. అసలు ఏం జరుగుతుందో కనీసం మీకైనా తెలుసా అంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వ చిహ్నాలైన కాకతీయ తోరణం, చార్మినార్‌లతో ఈ వెకిలి పనులు ఏంటంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లేని రాజముద్రతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇది.. ఈ కొత్త చిహ్నం ఎవరు, ఎప్పుడు ఆమోదించారంటూ నిలదీశారు. ఒకవేళ ఆమోదించకపోతే అధికారులు ఎందుకు దీన్ని వాడారన్నారు. దీనికి కారకులెవరో కనుక్కుని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఃూజముద్రను అధికారులు ఇష్టారీతిగా వినియోగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తక్కువ చేసేలా రాజముద్రలో మార్పులు చేసే ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం అత్యుత్సాహం చూపి రాజముద్రను మార్చారు. ఎల్ఆర్ఎస్‌పై సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం వివరాలు 2లో

## 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం

- రాజ్యసభలో మెజార్టీ మార్క్ చేరిన బిజెపి



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 27 :** రాజ్యసభ ఉప ఎన్నికల్లో 12 స్థానాలూ ఏకగ్రీవమయ్యాయి. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణకు ఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. 21వరకు నామినేషన్లు స్వీకరి ంచగా.. తొమ్మిది స్థానాల్లో భాజపా, రెండు స్థానాల్లో ఆ పార్టీ మిత్రపక్షాలైన ఎన్సీపీ, ఆర్ఎల్ఎం అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మరోవైపు, తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా పరిణామంతో ఎగువ సభలో ఎన్డీయే మెజార్టీ మార్కును అందుకుంది. తాజా ఎన్నికతో రాజ్యసభలో భాజపా బలం 96కి చేరగా.. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఆ బలం 112గా ఉంది. దీనికితోడు అధికార పార్టీకి ఆరుగురు నామినేటెడ్, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. తాజాగా కాంగ్రెస్ నుంచి ఒక సభ్యుడు గెలుపొందడంతో రాజ్యసభలో ప్రతిపక్షాల బలం 85కి పెరిగింది. రాజ్యసభలో ప్రస్తు తం మరో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్‌లో నాలుగు, మరో నాలుగు నామి నేటెడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాజ్యసభలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 237గా ఉండ గా.. ఇందుకు మెజార్టీ మార్కు 119గా ఉంది. కొత్త సభ్యులను కలిపి చూస్తే.. ఎన్డీయేకు రాజ్య సభలో మెజార్టీ ఉంది. కగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో ..కిరణ్ చౌధరి (భాజపా, హరి యాణా), మమతా మొహంతా (భాజపా, ఒడిశా), మిషన్ రంజన్ దాస్ (భాజపా, అస్సాం), రామే శ్వర్ తేలీ (భాజపా, అస్సాం), ధైర్యశీల్ పాటిల్ (భాజపా, మహారాష్ట్ర), రవ్‌నీత్ సింగ్ బిట్టూ (భాజ పా, రాజస్థాన్), ఉపేంద్ర కుశ్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా, బిహార్), నితిన్ పాటిల్ (ఎన్సీ పీ–మహారాష్ట్ర–), మనన్ కుమార్ మిశ్ర (భాజపా, బిహార్), జార్జి కురియన్ (భాజపా, మధ్య ప్రదేశ్), రాజీబ్ భట్టాచార్య (భాజపా, త్రిపుర), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్– తెలంగాణ) ఉన్నారు.

## అక్రమ నిర్మాణాల్లో ఎవరున్నా వదలం

**- కూల్చివేతలు తప్పవన్న కమిషనర్ రంగనాథ్**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27:** బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎవరినీ వదిలిపెట్టమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రాలో మెంబర్స్ గా మంత్రులు ఉన్నారు..అయినా సరే వారివి అక్రమనిర్మాణాలు అని తేలితే కూల్చేస్తామని హెచ్చ రించారు. ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి కాలేజీ ల పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే విచారణ ప్రారంభించామని అన్నారు. చెరువుల్లో నిర్మాణాలు చేసుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను గుర్తించాం.. వారిని త్వరలోనే జైలుకు పంపుతామన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించ బోతున్నా మన్నారు. హైడ్రా ఎవరికీ నోటీసులు ఇవ్వరు.. అక్రమంగా కట్టుకున్నారు అని విచారణలో తేలితే వెంటనే కూల్చివే స్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.



## బీజేపీ, బిఆర్ఎస్‌లు కుమ్మక్కైతేనే కవితకి బెయిల్: మంత్రి పొన్నం ప్రభాకర్


2లో

## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

(మొదటి పేజీ తరువాయి)

25 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన రచయితలు, కళాకారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించిన అనంతరం సరస్సును సందర్శించనున్నారు. అక్కడి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంలోని కోటగుళ్లను సందర్శించి పూజలు చేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపురంలోని లక్నవరం సరస్సు వద్దకు చేరుకొని హరిత రిసార్ట్‌లో ఇతర అధికారులతో కలిసి రాత్రి బస చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లక్నవరం నుంచి హనుమకొండ జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. 29న మధ్యాహ్నం 2.20 గంటలకు ఆలేరు మండలంలోని కొలనుపాక జైన దేవాలయాన్ని, సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 5.15 గంటలకు భువనగిరి కలెక్టరేట్‌లో రచయితలు, కళాకారులు,ప్రముఖులు,రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలను కలుస్తారు.

## రాజముద్రనే మార్చేస్తారా...?

(మొదటి పేజీ తరువాయి)

అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం హెల్ప్ డెస్క్ బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ రాజముద్ర మార్చేశారు. అధికారిక రాజముద్ర కాకుండా కొత్తగా చేసి పెట్టారు. అధికారులు రాజముద్రను మార్చడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ చారిత్రక గొప్పదనాన్ని తెలిపేలా రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని పెడితే, మున్సిపల్ కార్పొరేషన్ విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శిస్తున్నారు. వరంగల్ నగర ఔన్నత్యాన్ని తగ్గించేలా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


## బీజేపీ, బిఆర్ఎస్‌లు కుమ్మకైతేనే కవితకి బెయిల్: మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27:** కవితకు బెయిల్ అందరూ ఊహించిందే..బీజేపీ , బిఆర్ఎస్ లు కుమ్మక్కయి కవితకు బెయిల్ తెచ్చుకున్నారు.గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం లో ఉంది. డిల్లీలో దోస్తీ,గల్లీలో కుస్తీ అని ఆనాటి నుండి మేము అంటూనే ఉన్నాం.కేంద్రంలో ప్రతి బిల్లుకు బీజేపీకి ప్రత్యేక విమానంలో పోయి సహకరించిన ఘనత బిఅర్ఎస్‌ది.రాష్ట్రానికి సంబంధించి ఎలాంటి ప్రయోజనాలు జరగకపోయినా రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ కి తెలంగాణ ను తాకట్టుపెట్టిన పార్టీ బిఆర్ఎస్ ఈరోజు అదే తరహాలో 160 రోజులుగా జైల్లో ఉన్న కూతురు ను విడిపిచ్చుకోవడానికి తిరిగి బీజేపీ శరణు కోరారు. 10 సంవత్సరాల మీ స్నేహ బంధం వల్లె ఈ బెయిల్ వచ్చింది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మీ స్నేహం బయట పడింది. కాంగ్రెస్ ను నివారించడానికి మీరు ఇద్దరు కలిసి ఓట్లు వేసుకున్నారు కాబట్టి మీకు సీట్లలో డిపాజిట్ రాలేదుతెలంగాణ లో ఉనికే లేని బీజేపీ కి 8 సీట్లు అందుకే వచ్చాయి.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27:**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉండొచ్చని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ రెండు పార్టీ చీకటి ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ మంజూరు అయిందని ఆరోపించారు. కవితకు బెయిల్ వస్తుందని మూడు నాలుగు రోజుల నుంచే ప్రచారం చేస్తున్నారని అన్నారు. న్యాయమూర్తులు తీర్పు ఇవ్వకముందే వీళ్లు బెయిల్ వస్తుందని ఫిక్స్ అయిపోయారని అన్నారు.ఈ రెండు పార్టీలు ఎప్పటినుంచో ఒప్పందంలో ఉన్నాయని తెలిపారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డమ్మీ పాత్ర పోషించిందని విమర్శించారు. కేవలం బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే బీఆర్ఎస్ అలా చేసిందని అన్నారు. కవిత బెయిల్ విషయంలో ఇది మరోసారి రుజువైందని చెప్పారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కూడా కవిత కోసమే వదులుకున్నారని అన్నారు.




# సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన సభలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు. **ఆరోగ్యంతో చెలగాటమాడితే సస్పెండ్...** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాదులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

# టీచర్లు లేక పాఠశాలలు మూసివేత

- గిరిజన ప్రాంతాల్లో 43 స్కూళ్ల మూత
- సిగ్గు చేటని వ్యాఖ్యానించిన హరీష్ రావు



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27 :** ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడటమంటే పాలకులు సిగ్గుతో తలదించుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, తాగునీరు, రైతు రుణమాఫీ విషయాల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారని, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ హరీశ్ రావు ఎక్స్(ట్విటర్) వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మితమవుతుంది.. కానీ కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు తరగతి గదుల్లో చదువుకు నోచుకోని పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటి కాదు రెండు కాదు 43 పాఠశాలలు.. అదీ గిరిజనులు అధికంగా నివసించే ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక మూతపడటమంటే పాలకులు సిగ్గుతో తలదించుకోవాన్నారు.ప్రభుత్వ తప్పిదం వల్ల గిరిజనులు ప్రాథమిక విద్యకు దూరం కావడం క్షమించరాని నేరమని తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించింది ఉన్న స్కూళ్లను మూత వేయడానికా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని మూతపడ్డ 43 ప్రభుత్వ పాఠశాలలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. టీచర్ల నియామకం జరిగేవరకు విద్యా వాలంటీర్లను నియమించాలని విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు లేరన్న కారణంతో రాష్ట్రంలో ఏ ఒక్క పాఠశాల కూడా మూతపడకుండా చూడాలని, వెంటనే ముఖ్యమంత్రి స్థాయిలో విద్యాశాఖపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపాలని ఎక్స్ వేదికగా కోరారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మితమవుతుందని, కానీ కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు చదువుకు నోచుకోని పరిస్థితి దాపురించిందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ తప్పిదం వల్ల గిరిజనులు ప్రాథమిక విద్యకు దూరం కావడం క్షమించరాని నేరమంటూ ధ్వజమెత్తారు.

## క్రీడలకు 'హైదరాబాద్' ను వేదికగా మారుస్తాం.. డిప్యూటీ సీఎం భట్టి




**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27 :**ప్రపంచ ప్రసిద్ధి పొందిన క్రీడా పోటీలకు హైదరాబాదును వేదికగా మార్చేందుకు, అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.క్రీడలకు అవసరమైన నిధులను కేటాయిస్తామని వెల్లడించారు. జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీ స్టేడియంలో ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఒలంపిక్స్ తో పాటు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించే విధంగా క్రీడా శాఖను తీర్చిదిద్దుతామని, అందులో భాగంగానే స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకోల్పేందుకు శ్రీకారం చుట్టామన్నారు. అన్ని విద్యాసంస్థల్లో స్పోర్ట్స్ పీరియడ్ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తుందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే.శివసేన రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ఎన్నో క్రీడాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో స్పోర్ట్స్ అథారిటీ ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ వీసీఎండి కే.సోని బాలాదేవి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఉద్యోగుల సంఘం నేతలు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో ఉద్రిక్తత



**తెలంగాణ వీణ/పశ్చిమ బెంగాల్,ఆగస్టు 27 :** ట్రెయినీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనకు సంబంధించి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అట్టుడుకుతోంది. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘం 'పశ్చిమ బంగా ఛాత్రో సమాజ్' మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు.'నబన్నా అభియాణ్' పేరుతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అయితే, వారందరినీ పోలీసులు అడ్డుకోవడంతో సంతర్ గాచి వద్ద ఉద్రిక్త వాతావారణం ఏర్పడింది. హౌరాలోని పశ్చిమ బెంగాల్ సచివాలయం నబన్నాకు ఒక విద్యార్థి సంస్థ మార్చ్‌కు సిద్ధమవుతున్న సమయంలో ఇది జరిగింది. ఆందోళనకారులు బారికేడ్లను ధ్వంసం చేయడంతో పాటు పోలీసులపై రాళ్లను రువ్వారు. దీంతో పోలీసులు భాష్ప వాయువు ప్రయోగించారు. పరిస్థితులు అదుపుతప్పడంతో సీఎం మమతా బెనర్జీ ఇంటి వద్ద భద్రతను పెంచారు. నబన్నా వైపు మార్చ్‌లో పాల్గొన్న వారిలో 103 మంది పురుషులు, 23 మంది మహిళలు సహా మొత్తం 126 మంది నిరసనకారులను కోల్‌కతా పోలీసులు మంగళ వారం అరెస్ట్ చేశారు. ఈ హింసాత్మక ఘర్షణల్లో 15 మంది పోలీసులు గాయపడినట్టు సమాచారం. నబన్నా వద్దకు చేరుకున్న జనాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్, భాష్పవాయువు, వాటర్ క్యాన్‌లను ప్రయోగించారు. మరోవైపు పోలీసులపైకి దాడికి ప్రయత్నించిన నిరసనకారుల ఫోటోలను పోలీసు అధికారులు విడుదల చేశారు.ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్త ర్యాలీలు చేపట్టిన విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనంగా బెంగాల్ బీజేపీ విభాగంలో బుధవారం 12 గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సార్వత్రిక సమ్మె ఉంటుందని, ఇందులో పాల్గొనాలని బెంగాల్ బీజేపీ చీఫ్ సుకాంత మజుందార్ ప్రజలను కోరారు.దీనిపై స్పందించిన బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ విద్యార్థుల పట్ల పోలీసుల తీరుపై మండిపడ్డారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని ప్రయోగిస్తోందన్నారు. 'శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై రాజ్యాధికారం ఉండదన్న సుప్రీంకోర్టు ప్రకటనను పట్టిం చుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి బలవంతపు చర్యలు తీసుకోవడం మంచిది కాదు. ఇది జాతీ య భావాలను, జెండాను, దేశం, బెంగాల్ ప్రజలను అవమానించడమేనని ' ఏఎన్ఐతో అన్నారు.

## వచ్చే నెలలో గ్లోబల్ ఏఐ సమ్మిట్.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27 :**సెప్టెంబర్ 5, 6 తేదీల్లో గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ లోని ఓ హోటల్ లో మంగళవారం హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ ఏఐ రాజధానిగా నిలబెట్టే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. సమ్మిళిత పరిష్కారాలను సృష్టించడానికి ఏఐ అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. గణనీయమైన సానుకూల సామాజిక ప్రభావాన్ని నడిపించడానికి పరిశ్రమ నాయకులు, విధానకర్తలు, ఆవిష్కర్తల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ లక్ష్యాలను సాధించేందుకు తెలంగాణ సర్వసన్నద్ధంగా ఉందని వెల్లడించారు. ఏఐని ఉపయోగించుకుంటున్నప్పుడు, అది నిష్పాక్షికత, పారదర్శకత, జవాబుదారీతనంతో మానవాళికి సేవలందించేలా చూడాలన్నారు. త్వరలో ఏర్పాటుచేయబోయే నైపుణ్య విశ్వవిద్యాలయం, ప్రతిష్ఠాత్మక ఏఐ సిటీ లాంటి కార్యక్రమాలకు ఐటీ పరిశ్రమ కూడా సహకరించాలి" అని మంత్రి కోరారు.హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నాదెళ్ల మాట్లాడుతూ.. "కృత్రిమ మేధ నైపుణ్యాలతో పరిశ్రమకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని సృష్టించడంపై దృష్టి సారించి, శిఖరాగ్ర సమావేశానికి మద్దతు ఇవ్వడానికి హైసియా నిబద్ధతతో ఉందన్నారు. టాస్క్, టీ-హబ్, టీఎస్ఐసీ, ఇతర కీలక ప్రభుత్వ సంస్థల సహకారంతో ఏఐ లేదా జీఎన్ఏఐలో 10,000 మందికి పైగా విద్యార్థులను నైపుణ్యాలను పెంచాలని యోచిస్తున్నట్లు" తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణణ్, ఐటీఈ అండ్ ఈ శాఖ సీఆర్వో అమర్‌నాథ్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్, రమాదేవి, శ్రీనివాసరావు, శ్రీకాంత్ సిన్హా, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు వాతావరణ శాఖ భారీ హెచ్చరిక

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 27 :**తెలంగాణలో మరో ఆరు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రేపటి నుంచి పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మరో ఆరు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.తేలికపాటి నుంచి మోస్తరు లేదా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.ఈ మేరకు మంగళవారం ప్రకటన జారీ చేసింది. 29 ఆగస్టు, 2024 నాటికితూర్పు మధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళా ఖాతంలో తాజా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. తదుపరి 2 రోజుల్లో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ ఒరిస్సా.. ఉత్తర ఆంధ్రప్రదేశ్ కు దగ్గరగా వెళ్లే అవకాశం ఉంది.వీటి ప్రభావంతో తెలంగాణలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 2వ వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంది.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు: మంత్రి తుమ్మల

**తెలంగాణ వీణ/ఖమ్మం,ఆగస్టు27:** ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రెవెన్యూ, హౌజింగ్ అధికారులతో రెవెన్యూ, హౌజింగ్ పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు,పరిశ్రమలు, అభివృద్ధి కి స్థలాలు ఎంతో అవసరమన్నారు. రఘునాధపాలెం మండలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాల నియంత్రణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.మైనింగ్, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ కి అడ్డుకట్ట వేయాలన్నారు.ఖమ్మం అర్బన్ మండలం గోళ్లపాడు చానల్ పై ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ జీవో 58,59 లపై న్యాయబద్ధంగా లేని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకుని,ఫెన్సింగ్



ఏర్పాటు,రక్షణ చర్యలు చేయాలన్నారు. రోడ్డు ఆక్రమణలు,అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు.రోడ్ల విస్తరణ పై దృష్టి పెట్టాలన్నారు.ఎన్ఎస్పీ భూములకు సంబంధించి చట్టబద్ధంగా స్థలాల పంపిణీ, ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు.చెరువులు, కాల్వల స్థలాల పరిరక్షణ చేయాలన్నారు.డంపింగ్ యార్డ్ వద్ద ఏరోజుకారోజు తడి, పొడిచెత్త వేరుచేయడం, డిస్పోజ్ చేయడం జరగాలన్నారు.రహదారుల కిరువైపుల మొక్కలు నాటేటప్పుడు,విస్తరణ,కరంట్ లైన్లను దృష్టిలో పెట్టుకొని,భవిష్యత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.నిర్మాణం చేపట్టిన అన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి, అధికారులు అన్ని కాలనీలు సందర్శించి, నిర్మాణ పనుల పరిస్థితి ని తనిఖీ చేయాలన్నారు. ప్రారంభించిన ఇండ్లు పునాది, లెంటల్, స్లాబు వరకు, తుది దశలో ఉన్న ఇండ్ల పరిస్థితి వారిగా సమగ్ర నివేదిక సమర్పించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి, లబ్దిదారులకు అందజేయడానికి అవసరమైన నిధుల వివరాలు సమర్పించాలని మంత్రి అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ....గుర్తించిన స్థలాల పరిరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిపై అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్,డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్,ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు,ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి,గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఇర్రిగేషన్ ఇఇ అనన్య,హౌజింగ్ ఇఇ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు వద్దు బచ్చోడు మండలమే కావాలి

**- రామ సహాయం అరవింద రెడ్డి డిమాండ్**

**తెలంగాణ వీణ/తిరుమలాయపాలెం,ఆగస్టు27:** 25 గ్రామాలకు సెంటర్ గా రవాణా సౌకర్యం. పరిపాలన సౌలభ్యం కోసం బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బచ్చోడు మండల సాధన కమిటీ అఖిలపక్షం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయం కూసుమంచిలో 18 గ్రామపంచాయతీల తీర్మానాలు. 8 ఎంపీటీసీల తీర్మానాలతో వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఇటీవల కాలంలో సుబ్లేడు గ్రామంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారని అలాంటి ఆదేశాలను విరమించి గ్రామాల ప్రజలకు సెంటర్ గా ఉన్న బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకి రాకపోకలకు. పరిపాలన సౌలభ్యం కు. రవాణాకు అన్ని విధాల అనుకూలంగా ఉన్నటువంటి బచ్చోడు గ్రామాన్ని ఆలోచించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు బచ్చోడు గ్రామానికి అవకాశం కల్పించాలని రామ సాయం అరవింద రెడ్డి న్యాయవాది డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండలం ఖమ్మం కి దగ్గర్లో 30 నుండి 45 కిలోమీటర్ల దూరముగా ఉన్నందున పరిపాలన సౌలభ్యం దూరం



ఉండటం. ప్రజలకు ఆర్థిక భారం ఎక్కువ పడటం వలన బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే ఆర్థికంగా కూడా ఆదుకునే పరిస్థితి ఉంటుందని. సుబ్లేడు మరిపెడకు మున్సిపాలిటీకి మూడు కిలోమీటర్ల దూరంలోనే మారుమూలకుం ఉండటం వలన ప్రజలు ఆ గ్రామం వెళ్లడానికి ఎన్నో అవస్థలు పడాల్సిన అవసరం ఏర్పడుతుందని అలాంటి గ్రామాన్ని మండలం కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందుల గురి చేసిన వారు అవుతారని అర్విందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఆలోచించి గుండెకాయగా ఉన్న బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ స్వర్గీయ రామ సాయం భువన సుందర్ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.సుబ్లేడు వద్దు బచ్చోడే మండలం కావాలని ఎన్నో పోరాటాలకి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎందరో అమరులు త్యాగం ఉన్నదని అలాంటి బచ్చోడు గ్రామానికి మండల కేంద్రంగా ఇస్తే వారి జ్ఞాపకార్థంగా భూములను ఇవ్వడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీపీ మట్టే గురువయ్య. పల్లె మల్లయ్య. తిమ్మిడి హనుమంతరావు. జక్కుల యాదగిరి. గొర్రెపాటి రమేష్. మాజీ ఎంపీటీసీ సభ్యులు సకినాల వెంకన్న. ఆ మంచి దయాకర్. వేములపల్లి మల్లికార్జున్. గొర్రెపాటి దర్గయ్య. గైగోళ్లపల్లి సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి.. లాల్ సింగ్ తండ సర్పంచ్ వెంకన్న. చందెతాండ సర్పంచ్ ఉపేందర్. గొర్రె పాటి వీరస్వామి. చింతల యాదగిరి. బింగి రమేష్. తాటికొండ అనంత చారి. నందిపాటి మల్లికార్జున్. గొర్రెపాటి ఎల్లేష్. గుండమల ఉపేందర్. తాటికొండ ధర్మచారి. తిమ్మిడి రఘు బాబు. బాలు. దేవి సింగ్. అంగిరేకుల రమణ. సకినాల యాద గిరి. దారమళ్ళ కృష్ణ. గొర్రెపాటి లింగయ్య. గొర్రెపాటి శ్రీరామ్ తిమ్మిడి హనుమంతరావు బచ్చోడు సాధన కమిటీ పాల్గొన్నారు.

# ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- మహిళలను రక్షించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - ఆర్జీకర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పై పూర్తి విచారణ జరిపించాలి - వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ - పర్వతగిరి మండల్ ప్రధాన కార్యదర్శి ఎద్దు రాహుల్**

**తెలంగాణ వీణ/పర్వతగిరి,ఆగస్టు27:** పర్వతగిరి మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కోల్ కత్తా డాక్టర్ పై జరిగిన హత్యాచారం చేసిన నిందితులని తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ వి వాంట్ జస్టిస్ అనే నినాదాలతో విద్యార్థులతో, కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 200 మంది విద్యార్థులతో ర్యాలీ తీయడం జరిగింది. ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పాల్గొన్నారు అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ. గత వారం ఆగస్టు 9వ తేదీన కోల్‌కత్తాలోని అత్యాచార ఘటన యావత్ దేశాన్ని షాక్‌కి గురిచేసింది అన్నారు,ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్,ఆస్పత్రిలో ట్రైనీ పీజీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న 31 ఏళ్ల యువతిపై అత్యంత దారుణంగా అత్యాచారం, చేసి హత్య చేశారన్నారు, నైట్ డ్యూటీలో ఉన్న వైద్యురాలి మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున కాలేజ్ సెమినార్ హాలులో కనిపించిందన్నారు,ఈ మృత దేహన్ని పోస్టుమార్టం చేసి చూస్తే నివేదికలో ఆమె పెదవులు, గొంతు, ముఖంపై గాయాలు ఉండటమే కాకుండా ఆమె కళ్లు, నోరు, ప్రైవేట్ భాగాల నుంచి






రక్తస్రావం అయినట్లు నివేదికలో తేలిందన్నిరు,ఇదే కాకుండా ఆమె శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం గణనీయమైన స్థాయిలో కనిపించినట్లు పోస్టుమార్టం నివేదిక తెలిసిందన్నారు, ఈ విషయాన్ని బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వెల్లడించడం జరిగింది, కావున ఇది ముమ్మాటికి సామూహిక అత్యాచారామని అన్నారు,ఈ కేసులో బెంగాల్ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులు నిర్లక్షం చేశారు, కావున సిబిఐ కి అప్ప జెప్పి వైద్యురాలు కుటుంబంకు న్యాయం చేసి,దోషిలను పట్టుకోని కఠినంగా శిక్షించాలి. ఈ సంఘటపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.అదేవిధంగా ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూలి ఆర్.జి. కర్ మెడికల్ కాలేజీ/ హాస్పటల్‌లో అగంతకులు నైట్ డ్యూటీలో ఉన్న ఒక మహిళా వైద్యురాలిని అత్యాచారం చేసి, హత్య గావించారు. ఈ సంఘటనలో కేవలం ఒకరో, ఇద్దరో వ్యక్తుల ప్రమేయం కాకుండా ఆ కాలేజీలో ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులు సంఘ వ్యతిరేక శక్తులో కుమ్మక్కై డ్రగ్స్, సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అని అన్నారు. నిషేధించిన డ్రగ్స్ వాడుతున్న కాలేజీ యజమాన్యం నిర్లక్ష్యం వల్లే జరిగిందనుకోవచ్చు గతంలో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల గర్ల్స్ కన్వీనర్ శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు రక్షణ లేకుండా ఉంది. ప్రజలను కాపాడే డాక్టర్లకు హాస్పిటల్స్ లో సైతం రక్షణ లేకుండా పోతుందిన్నారు. ఇదేనా స్వాతంత్రం అని ప్రశ్నించారు. ఇలా అయితే పోలీసులకు, లాయర్లకు, ప్రభుత్వ ఆఫీసర్లకు, విధుల్లో ఉండగా రక్షణ కల్పిస్తారు. అదేవిధంగా డాక్టర్లకు సైతం ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. పైశాచిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని మౌనిత కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కమిటీ రమ్య శ్రీ,అద్విక, దీక్ష, నాయకులు ఉల్లెంగుల సిద్ధు,దామసాని సంతోష్ కుమార్, రమాసాని సుమంత్,రాచా ప్రదీప్,ముదురుకోళ్ల అభి, వేల్పుల చరణ్, మండల రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల నూతన భవన సమస్యలు పరిష్కరించాలి

**- మండల కేంద్రంలోని బస్టాండ్ లో సీసీ రోడ్లు, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్‌కి వినతిపత్రం అందజేత - ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో- కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు**

**తెలంగాణ వీణ/కురవి,ఆగస్టు27:** ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని గత ప్రభుత్వాహయంలో ఆశ్రమ పాఠశాల నూతన భవనం ఏర్పాటు చేశారు కానీ హాస్టల్ కు సంబంధించింది కరెంటు, మరుగుదొడ్లు, నీటి సదుపాయం ,బ్లాక్ బోర్డులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారు . ఇప్పుడు నూతన భవనం మందు బాబులకు అడ్డగా మారింది. కావున ఈ ప్రజా ప్రభుత్వమైనా స్పందించి తక్షణమే ఆశ్రమ పాఠశాలలో నూతన భవన సమస్యలు పరిష్కరించి ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. మరియు మండల కేంద్రంలోని బస్టాండులో సిసి రోడ్లు నిర్మించాలని మరియు అదే విధంగా విద్యార్థులకు, సామాన్య ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు వాటర్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్ నాయకులు గణేష్,మహేందర్, సునీల్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు..

## పిండిప్రోలు గ్రామంలో ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో పేకాట రాయుళ్ళ పట్టివేత

**తెలంగాణ వీణ/తిరుమలాయపాలెం,ఆగస్టు27:** తిరుమలాయ పాలెం ఎస్సై జగదీష్ తన సిబ్బందితో నమ్మకమైన సమాచారం మేరకు పిండిప్రోలు గ్రామం నందు ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న కత్తుల రాంబాబు, రాయిండ్ల రాములు, బాషిపొంగు శేఖర్ అను ముగ్గురిని పట్టుకొని రూ.3200 నగదు, 3 సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని ముగ్గురుని అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేయడమైనది.

## చిన్ననాగరంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**తెలంగాణ వీణ/ఇనుగుర్తి,ఆగస్టు27:** మండలంలోని చిన్నానాగరంలో బండారు శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటుచేసిన రేణుక ఎల్లమ్మ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే మురళి నాయక్ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ....వాటర్ ప్లాంట్ శుద్ధిచేసిన మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరు అశోక్ గౌడ్,తమ్మడపల్లి కుమార్, తుమ్మనపల్లి సతీష్ చారి, చిన్నాల కట్టయ్య,మునిగంటి రాజు చారి,బండారు జంపయ్య గౌడ్,చెడుపాక శేఖర్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కురిమిళ్ల రమేష్ చారి

**- నియామక పత్రాన్ని అందజేసిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తెలంగాణ వీణ/నర్సంపేట,ఆగస్టు27:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణానికి చెందిన కురిమిళ్ల రమేష్ చారిని జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అందజేశారు. కురిమిళ్ల రమేష్ చారి మాట్లాడుతూ ఈ నా నియామ కానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపుదాడులు: ఎస్సై సురేష్

**తెలంగాణ వీణ/నర్సింహులపేట,ఆగస్టు27:** నర్సింహులపేట గ్రామ శివారు గుట్టల్లో మంగళవారం పోలీసులు దాడులు చేసి గుడుంబా తయారీ చేసే బెల్లం పానకం ధ్వంసం చేశారు. మండలంలోని రూప్ల తండాకు చెందిన గుగులోతు మోహన్ అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల లీటర్ల సారాయి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మలోతు సురేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారి పై చర్యలు తీసుకోని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబాకు అలవాటు పడి ఎంతో మంది కుటుంబాలను చిన్నాబిన్నం చేసుకొని చివరికి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తున్నట్లు తెలిసిన, అమ్మిన వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కవితకు బెయిల్...

## - పలు జిల్లాల్లో విజయోత్సవాలు..


**తెలంగాణా వీణ/హైదారాబాద్:** డిల్లి లిక్కర్ స్కాం కేసు కు సంబంధించి రెండు కేసుల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం తో వివిధ జిల్లాలలో బీఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నిజామాబాద్‌లో బీఆర్ జా నాయకులు సంబరాలు జరుపు కొన్నారు కామారెడ్డి. ఆదిలాబాద్.కరీంనగర్ జిల్లాలలో పాటు సిద్ది పేట మెదక్‌లో టపాకాయలు కాల్చి కవిత జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. 165 రోజుల తర్వాత కవిత జైలు నుంచి విడుదలై బుధవారం మధ్యాహ్నానికి హైదారాబాద్ చేరుకోనన్నారు.



కంటోన్మెంట్ ఆరో వార్డు నందమూరి నగర్ కాలనీ వాసుల తో కలిసి బస్తీలో ని పలు ప్రాంతాలు పర్యటించి పలు సమస్యలు తెలుసుకున్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్..ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తెలపడం తో త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్వంత్ రెడ్డి, మారుతి గౌడ్, సదానంద్, ప్రవీణ్ యాదవ్, ముప్పిడి మధుకర్, బద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

– తెలంగాణ వీణ/కంటోన్మెంట్

## భూ లక్ష్మి అమ్మవారి విగ్రహాలు ధ్వంసం..



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** చెంద్ర యన గుట్ట పరిదిలో నీ రక్షాపురంలో ఆరాధ్యంగా పూజించే భులక్ష్మి అమ్మవారి విగ్రహా లను ఎం ఐ ఎం పార్టీ దుండగులు సోమవారం అర్ధరాత్రి ధ్వంస ం చేశారు. ఈ ఘటన తెలియగానే స్థానిక మహిళలు యువ కులు ఆలయం ముందు బైఠా యించి ఆందోళన చేపట్టారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు.

## ఇంటింటా కృష్ణాష్టమి వేడుకలు



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా యాదగిరి పల్లి గ్రామం లో వేదాంతం పద్మ ఇంట్లో కృష్ణాష్టమి సందడి శ్రీ భాగ్యలక్ష్మి మహిళ భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి భజన చేస్తూ కీర్తనలు పాడుతూ కృష్ణుడు యొక్క లీలలు గుర్తు చేసుకుని తన్మయత్వంతో మై మర్చిపోయారు పూజ అనంతరం తీర్థప్రసాదాల తో ముగిసింది.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై సీఎంతో చర్చించి పరిష్కరిస్తా

## - జీహెచ్ జే సొసైటీ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ..

**తెలంగాణవీణ/హైదరాబాద్:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని ముఖ్యమంత్రి, మంత్రి మండలి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులు సభ్యులుగా ఉన్న తమ సొసైటీకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కోరారు. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ లు మంత్రికి జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను వివరించారు. తమ సొసైటీలో



దాదాపు 1400 మంది జర్నలిస్టులున్నారని, వీరిలో చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేళు కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులంతా తమకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారని మంత్రితో అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇస్తామని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి కేబినెట్ ఆమోదం ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలిస్తామని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సొసైటీ ప్రతినిధులు పులిపలుపుల ఆనందం, సీతారామరాజు, వీరారెడ్డి, పి.నాగవాణి, వేముల పుష్పలత, డి. వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

---

# కల్వకుంట్ల కవితకు బెయిల్....

## - కోఠి పుత్లిబౌలి చౌరస్తాలో సంబరాలు...

తెలంగాణవీణ/హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నేతలు సంబరాలు జరుపుకున్నారు. హైదారాబాద్ కోఠి లోని పుత్లిబౌలి చౌరస్తాలో స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. గోశామహల్ బిఆరెస్ సీనియర్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్ గౌడ్,మహిళా బిఆర్ఎస్ నేతలు ...మాట్లాడుతూ..ఈ రోజు కల్వకుంట్ల కవిత గారికి సుప్రీం కోర్ట్ బెయిల్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ని




ఎదుర్కొనే సత్తా లేక ఒక మహిళా నాయకురాలు, అందులో కేసీఆర్ కూతురు కాబట్టి కవితని ఇబ్బంది పెడితే కేసీఆర్ తగ్గి వాళ్ళ దగ్గరికి వస్తాడనే ఆలోచనలో కవిత మీద లేని పోని కేసులు పెట్టి ఇన్ని రోజులు ఇబ్బంది పెట్టారు. యావత్ తెలంగాణ ప్రజలు అందరు నిజానిజాలు తెలుసుకుంటున్నారు. ఏ పార్టీ ప్రభుత్వం లో తెలంగాణ ప్రజలకు ఏం ఒరిగేది లేదని, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కాపాడాలన్నా, తెలంగాణ అభివృద్ధి లో ముందుకు సాగాలన్నా దే కేవలం కేసీఆర్ , బీఆర్ఎస్ పార్టీ తోనే



సాధ్యం అని అతి తక్కువ కాలంలో తెలుసుకొని కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకుల పై తిరుగుబాటు చేశారని అన్నారు. రానున్న రోజుల్లో కల్వకుంట్ల కవిత ప్రజల మద్దతు తో ఎవ్వరు ఊహించని ఎత్తుకు ఎదుగుతారని, తెలంగాణ సమాజానికి ఏ ఇబ్బంది వచ్చిన కొట్లాడే సత్తా కవితకి నూటికి నూరు శాతం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళ నాయకురాలు ప్రియ గుప్త , మహ్మద్ సలీం , బాబా షార్ఫుద్దీన్ , మహ్మద్ హాబీ అజ్జు , మహ్మద్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

# ఇందూరు తిరుమలలో గోకులాష్టమి వేడుకలు

**తెలంగాణ వీణ/హైదారాబాద్:** నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్ పెల్లిఇందూరు తిరుమల గోవిందవనమాల క్షేత్రం నర్సింగపల్లి ఆలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు. శ్రావణ మాసం రోహిణి నక్షత్రం శ్రీకృష్ణ జన్మ నక్షత్రం సందర్భంగా జన్మాష్టమి వేడుకలను వేడుకగా నిర్వహించారు. గోధూళి వేళ గోపూజతో మొదలైన శ్రీకృష్ణ



జన్మాష్టమి వేడుకలు. సాంప్రదాయ బద్ధంగా కోలాహాలంగ వేడుకలను నిర్వహించిన ఆలయ ప్రధాన ధర్మకర్త ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి. గోపూజ అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉట్టి కొట్టే కార్యక్రమంలో మూడు జట్లు పాల్గొన్నాయి. ఈ సంవత్సరం "జై శ్రీరాం" జట్టు ఉట్టినికొట్టి మొదటి బహుమతిని పొందింది. అర్చక స్వాములు సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య క్రతువును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఇందూరు అన్నమయ్య నర్సింహా రెడ్డి దంపతులు, సుదర్శన్ రెడ్డి దంపతులు రాములు, రవింధర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్,నర్సా రెడ్డి, రమేష్ రాజేశ్వర్, సాయిలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 1 కోటి 20 లక్షల ప్రత్యేక నిధులతో శంకుస్థాపనలు

## - మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ - బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్

**తెలంగాణ వీణ/మేడ్చల్, ఆగస్టు27:** మేడ్చల్ నియోజకవర్గం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మేడ్చల్ నియోజకవర్గానికి 10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో అందులో నుండి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కీ 1 కోటి 20లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. 1,4,6,13,17,18,23 డివిజన్లలో కమ్యూనిటీ హాల్లు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన టీపీసిసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మేయర్ అజయ్ కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో




బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, స్థానిక కార్పొరేటర్లు, పులగండ్ల హేమలత జంగా రెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్, దానగళ్ల అనిత యాదగిరి, బింగి జంగయ్య యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు



సింగిరెడ్డి పద్మ రెడ్డి,సుమన్ నాయక్, కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి,కుర్రి శివ శంకర్,మున్సిపల్ అధికారులు మరియు కాలనీ సభ్యులు పాల్గొన దం జరిగింది.ఒక్క బోడుప్పల్ కార్పొరేషన్ కాదు మేడ్చల్ నియోజకవర్గం లో అభివృద్ధికై తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

# లబ్దిదారులకు సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..

**తెలంగాణ వీణ/హనుమకొండ ప్రతినిధి: ఆగస్టు 27:** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ నివాసంలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. హనుమకొండ కుమార్ పల్లికి చెందిన మోహినమ్మకు రూ. 40 వేల రూపాయలు, పాలకుర్తి మండలం, గూడూరు కు చెందిన మారేపల్లి ప్రభాకర్ కు రూ. 60వేల రూపాయలు, చిల్పూరు మండలానికి చెందిన హైమ కు రూ. 48 వేల రూపాయలు, కాజీపేట మండలం, రాంపూర్ కు చెందిన అశోక్ కు రూ. 20 వేల రూపాయలు, జనగామ జిల్లా నడిమెట్ట మండలం, గండిరామారానికి చెందిన రజితకు రూ. 10,500 రూపాయల చెక్కులను ఎంపీ డా. కడియం కావ్య స్వయంగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి తో నేడు నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** తెలంగాణ ఆడబిడ్డ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత కు సుప్రీం కోర్టు లో బెయిల్ లభించడం హర్షణీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నటికైనా న్యాయం గెలుస్తుందన్న నమ్మకాన్ని సుప్రీం కోర్ట్ మరో మారు రుజువు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక, కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్రపూరిత దోరణితో వ్యవహరించడం బాధాకరం అన్నారు. కనీస ఆధారాలు కూడా లేని కేసులో, ఎంఎల్సీ కవితను ఇరికించడం ద్వారా కెసిఆర్ కుటుంబాన్ని బియర్ఎస్ పార్టీని ఇబ్బందిపెట్టాలని చూశారని , ఐదు నెలలుగా జైలులో పెట్టి మానసిక వేదనకు గురిచేశారని అయినప్పటికీ సుప్రీం కోర్టు ఆదేశాలతో చెక్కు చెదరని మనోధైర్యంతో, కవిత బయటకు రాబోతుందన్నారు. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని మహిళను కనీసం ఆధారం కూడా లేకుండా కేసుల్లో ఇరికించడం ద్వారా, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడటం మంచిది కాదని, ఇది ఏ పార్టీకి కూడా మంచి పద్దతి కాదని హితవు పలికారు. సుప్రీం కోర్ట్ బెయిల్ మంజూరు చేసినా కొన్ని రాజకీయ పార్టీలు వాటి ప్రతినిధులు జీర్ణించుకోలేక, నోటికి వచ్చినట్లు ఆరోపణలకు దిగడం సిగ్గు చేటని పేర్కొన్నారు. విమర్శలు చేస్తున్న పార్టీల నాయకుల ఇళ్లలోని మహిళలకు, ఇదే పరిస్థితి ఎదురైతే ఇలాగే వ్యవహరిస్తారా అనీ ప్రశ్నించారు. ఎన్నటికైనా నిజం నిప్పులాంటిదని న్యాయమే గెలుస్తుందని ధిమా వ్యక్తం చేసారు.

# అక్రమార్కులను శిక్షించే విధంగా హైడ్రా ఉండాలి: కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** హైడ్రా అంటే హైడ్రామా కాకుండా...అలాగే కాంగ్రెస్ నాయకులకు జేబు సంస్థగా మారకుండా, అక్రమార్కులను శిక్షించే సంస్థ గా ఉండాలని కోరిన కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) డైరెక్ట్ ఏ వి.రంగనాథ్ ఐ పి ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి, కూకట్పల్లి నియోజకవర్గం లో ఉన్న, చెరువుల పూర్తి వివరాలను అందించి ,వాటి యొక్క కబ్జాల వివరాలను వివరించిన మూసాపేట్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ ,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, కూకట్పల్లి నియోజకవర్గం లో ఉన్న చెరువులను కాపాడాలని, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎప్పుడో నిర్మించిన భవనాలను, కూల్చి వేయాడంలో కొంత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, పేద ప్రజలకి అన్యాయం జరగకుండా చూడాలని,



బడా బాబులు ఎఫ్టిఎల్ పరిధిని మార్చి, అక్రమంగా పర్మిషన్లు తీసుకొని నిర్మిస్తున్న నిర్మాణాలను ఆపాలని, భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా, ఎఫ్ టి ఎల్ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరుతూ, హైడ్రా అంటే డ్రామా కాకుండా అక్రమార్కులపై ఉక్కు పాదం మోపి ఆదర్శవంతంగా ఉండాలని, కాంగ్రెస్ నాయకుల జేబు సంస్థ గా మారకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఏ వి రంగనాథ్ ను కోరడం జరిగిందని,అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ, తప్పకుండ చర్యలు చేపడుతాం అని డైరెక్టర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారని తెలిపిన కార్పొరేటర్ మహేందర్.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో**



**తెలంగాణ వీణ/తార్నాక:** తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాస్టమి పండుగ అంగరంగ వైభవంగా గొల్ల కురుమలు గ్రామ ప్రజలతో కలిసి పెద్ద పండగ వాతావరణం గా సంబరాలు జరుపుతూ శ్రీకృష్ణ భగవాను ఫోటోకు ఆడువాల శంకర్ అయ్యగారు ఆధ్వర్యంలో పూజలు చేసి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి అనంతరం శ్రీకృష్ణుని వేషంతో చిన్నపిల్లలతో ఉట్టి కొట్టించే కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు సంబరాలు జరుపుకొని మిఠాయిలు పంపిణీ చేశారు. గోవర్ధనగిరి పర్వతాన్ని ఎత్తిఎంతోమంది ప్రజలను రక్షించిన ఆ శ్రీకృష్ణుడి అనుగ్రహం కృపతో మీ జీవితంలో సంతోషం, ఆనందం, శాంతి నిండాలని ఆకాంక్షిస్తూ శ్రీకృష్ణుడి ఆశీస్సులు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్ భీమవరం మండల అధ్యక్షులు కొమ్మ శ్రీనివాస్ యాదవ్ గ్రామ నాయకులు దేవుని శంకరయ్య అడువాల సత్యనారాయణ దాడి రాజబాబు మేడ రవీందర్ రెడ్డి దాడి తిరుపతి కొమ్ము జయరాజు విజయరాజు ముదిగిరి బీరేష్ రాస ప్రసాదు దేవ మనోహర్ అవరగాని ఉమేష్ యాదవ్ జాగటి నాగరాజు యాదవ్ అడువాల శ్యామ్ బోయ మహేందర్ ఇజ్జగిరి సతీష్ నవీన్ సుబ్బి మహిళలు పాల్గొన్నారు.

# ఓయూ ప్రొఫెసర్ కుంభం మధుసూదన్ రెడ్డి 90వ జన్మదిన వేడుకలు



**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్,మాజీ డీన్ సోషల్ సైన్స్ అయినా ప్రొఫెసర్ కుంభం మధుసూదన్ రెడ్డి 90వ జన్మదిన వేడుకలో వైఎంసిఏ నారాయణగూడ లోని భారత్ విద్యాసంస్థల వ్యవస్థాపకులైన సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సభలో హాజరైన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు యూనివర్సిటీలో మరియు తెలంగాణ ఏర్పాటులో ఆయన చేసిన కృషిని కొనియాడారు ఇందులో ప్రొఫెసర్ తిప్పారెడ్డి పాట్నా హైకోర్టు జడ్జి అభిషేక్ రెడ్డి గారు ప్రొఫెసర్ వినాయక రెడ్డి తెలంగాణ ప్రభాకర్ తాండూర్ రంగారావు కుంభం అరవింద రెడ్డి దాసోజు శ్రవణ్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్టాండ్లీ విద్యాసంస్థల అధిపతులైన కృష్ణారావు ప్రదీప్ రెడ్డి చిన్న సోమన్న మాజీ వైస్ ఛాన్సర్లు ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ ప్రొఫెసర్ లక్ష్మి కాంత్ రాథోడ్ ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి ప్రొఫెసర్ రమేష్ రెడ్డి ప్రొఫెసర్ ముత్యంరెడ్డి ప్రొఫెసర్ హరినాథ్ బాణాపురం మధుసూదన్ రెడ్డి డాక్టర్ పరశురాం ప్రేమయ్య కిషోర్ రెడ్డి జితేందర్ రెడ్డి ప్రొఫెసర్ రాములు ప్రొఫెసర్ లక్ష్మి మరియు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సభకు ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం గంటా మనోహర్ రెడ్డి నిర్వాహకులుగా వివరించారు హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ మరియు టీజేఎస్సీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీరామ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు ఆత్మహత్యయత్నం



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** తమ పెరుమీద పట్టా చేయడం లేదని ఓ రైతు తహసిల్ దార్ కార్యాలయం ఎదుట ఆత్మ హత్య యత్నానికి పాల్పడ్డాడు.కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి కి చెందిన రైతు తనకు వారసత్వ పట్టా చేయడం లేదని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్యా యత్నం చేశాడు.మంత్రి భగవాన్ అనే రైతు తనకు వారసత్వంగా సంక్రమించిన భూమినీ తన పేరిట పట్టా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చే శాడు.తండ్రి మొ గులయ్య పేరు మీద ఉన్న సర్వే నెంబర్ 856.68 ఎకరం భూమిని తన పేరు పైన చేయడం లేదని రామారెడ్డి తహసీల్దార్ తహసీల్దార్ అధికారులు చేయడం లేదని మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.స్థానికులు అతన్ని రక్షించారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మల్కాజిగిరి కార్పొరేటర్లు వినతి



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మల్కాజిగిరి సర్కిల్లోని బండ చెరువు, సఫిల్గుడా చెరువు, రామకృష్ణాపురం చెరువు, సరసుల అక్రమణాలకు చెరువులకు మురికి కోపం కాకుండా రక్షించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు కలిసి వినతి పత్రం అందజేశారు. మౌలాలి డివిజన్లో ఇంక్రోచ్మెంట్ మెయిన్ రోడ్ ఇంక్రోచ్మెంట్ ద్వారకమై కాలనీ పార్క్ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఫిర్యాదు, వినాయక నగర్ డివిజన్ పరిధిలోని బండ చెరువులు అక్రమ నిర్మాణాలు చెరువు కాపాడాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఓవైసీ కబ్జా చేసిన సెల్కమ్ చెరువులో ప్రొటెక్ట్ చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ కమిషనర్ కు వినతి పత్రం లో తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్లు తెలిపారు.



# ఆలయ వార్షికోత్సవ ప్రత్యేక పూజలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు

**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** ఆలయ వార్షికోత్సవ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు, కూకట్ పల్లి కెపిహెచ్బి డివిజన్ 9వ ఫేస్ లో గల శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి దేవాలయంలో, జరుగు వార్షికోత్సవ పూజా కార్యక్రమాలకు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు దంపతులు హాజర య్యారు. మంగళవారం ఉదయం జరిగిన పుణ్యాహావచనం కార్యక్రమం, అలాగే సాయంత్రం ధ్వజ పటం కట్టడం. అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆయన మ్లాడుతూ ,ఆ గణపతి దేవుని యొక్క ఆశీర్వచనాలు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# రాంకీ అక్రమ నిర్మాణాలపై కొరడా..

**- రంగంలోకి దిగిన టిపీఓ స్రవంతి, ఆర్ఐ వీరేంద్ర సాయి..**





**తెలంగాణవీణ/జవహర్ నగర్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం నుండి తిమ్మాయిపల్లికి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని రాంకీ సంస్థ అక్రమంగా నిర్మిసు న్న ప్రహరీ గోడను అధికారులు కూల్చివేశారు. మున్సిపల్ కమిషనర్ మోహన్ రెడ్డి, కాప్రా ఎమ్మార్వో సుచరిత అక్రమ నిర్మాణాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించడంతో మంగ ళవారం టిపిఓ స్రవంతి, ఆర్ఐ వీరేంద్ర సాయి రాంకీ నిర్మిస్తు న్న అక్రమ ప్రహరీ గోడను జెసిబీ సహాయంతో తొలగించారు. కాగా రామ్కీ సంస్థ నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణానికి ఎలాం టి అనుమతులు లేవని, అక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

**తెలంగాణవీణ/యాచారం :** యాచారం మండలం మంథన్ గౌరెల్లి గ్రామానికీ చెందిన బోగ్రమ్మ మంగళవారం రోజు అనారోగ్యం కారణంగా మరణించారు.స్థానికుల ద్వార విష యం తెలుసుకున్న బిజెపి గిరిజన మోర్చా యాచారం మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ బోగ్రమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం 5000 రూపాయలు అందజేసారు.గణేష్ నాయక్ మాట్లాడుతూ బోగ్రమ్మ మరణం చాలా బాధాకరమైన విషయం అని,వారి కుటుంబానికి తీరని లోటు అని చెప్పారు.మంతన్ గౌరెల్లి గ్రా మంలో ఇలాంటి విషయంలో ఎప్పుడూ నా సహకారం ఉంటుందని చెప్పారు. బిజెపి గ్రామ అధ్యక్షుడు కస్నా నాయక్, బట్టు వెంకయ్య,సభవత్ మాన్ సింగ్ నాయక్,బిక్కు నాయక్, కరంతోట్ పాండు నాయక్,సభవట్ శ్రీకాంత్ నాయక్,సుమన్ నాయక్,రాజు,వంకేశ్వరం,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నృసింహ సేవలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ సన్నిధిలో. నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వారిని వేదాశీర్వచనం చేశారు.స్వామివారి ప్రసాదం అందజేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎంపీ రాజ్యసభ్యులు డా.కె. లక్ష్మణ్




**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ స్వామి వారిని ఎంపీ రాజ్యసభ్యులు డా.కె. లక్ష్మణ్ శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శన దర్శనానంతరము వేదపండితులచే వేదాశీర్వచనము చేశారు. ఆలయ ఏఈఓ భాస్కర ఎంపీ డా.కె. లక్ష్మణ్ కి శ్రీ స్వామి వారి ఫొటో మరియు ప్రసాదము ఆందజేసియున్నారు.

## జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు...

**తెలంగాణవీణ/జవహర్ నగర్:** తూముకుంట మున్సిపల్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో సెప్టెంబర్ 1న మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ స్టాండ్లీ జోన్స్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ జిల్లా స్థాయిలో నిర్వహించే అండర్ 14, 16,18,20, బాల బాలికలకు పరుగు పందెం జంపింగ్ ఈవెంట్స్ త్రోయింగ్ ఈవెంట్స్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది క్రీడాకారులను ఎంపిక చేసి పదోవ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా తరఫున ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు, ఈ క్రీడా పోటీలలో విజేతలైన వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు సెప్టెంబర్ ఒకటిన ఉదయం ఏడు గంటలకు తూముకుంటలో తెలంగాణ క్రీడా పాఠశాల కూరపాటి రాజశేఖర్ 9849612733 ఆర్గనైజి ంగ్ సెక్రటరీ మేడ్చల్ డిస్ట్రిక్ట్ అథ్లెస్ స్టేషన్లో రిపోర్ట్ చేయాలని తెలిపారు.

## యాదాద్రి కొండ పై శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవం..



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం లో శ్రీ వైష్ణవ సాంప్రదాయం ప్రకారం శ్రీ కణ్ణన్ తిరునక్షత్రం శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవాన్ని త్రయాహ్నిక దీక్ష తో నిర్వహించడం ఆలయ సాంప్రదాయం. ఈ సాంప్రదాయాన్ని అనుసరించి ప్రభాతములో నిత్య కైంకర్యములు జరిగిన తర్వాత శ్రీ కృష్ణ స్వామికి, కళ్యాణ మూర్తి కి నవ కలశ స్నాపనము, మూల మంత్ర, మూర్తి మంత్ర హవనములు, మహా పూర్ణాహుతి చేశారు. శ్రీ కృష్ణ ఆవిర్భావ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పారాయణము, దివ్య ప్రబంధ పాశుర పఠనము, ప్రత్యేక అర్చన, ప్రత్యేక నివేదనలు, మంగళాశాసనము, చాత్మార, తనియ విన్నపము, తీర్థ ప్రసాద గోష్టి తో ఈ కార్యక్రమము ముగిసింది.



## విద్యార్థులు విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి ఏఐఎస్ఎఫ్ పిలుపు..

**- రామగల్ల నరేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్**


**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** సిద్దిపేట జిల్లా చేర్యాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య చేర్యాల డివిజన్ సమితి ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రారంభించి మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడిందని భారత దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘంగా చరిత్రపుటల్లో నిలిచిందని దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అలాంటి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ప్రతి సంవత్సరం విద్యార్థుల నుండి సభ్యత్వ నమోదు



కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల పక్షాన గల్లి నుండి ఢిల్లీ వరకు పాఠశాల నుండి యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులను సంఘటితం చేస్తూ పోరాటం నిర్వహిస్తుందని తెలియజేశారు అదే విధంగా విద్యా కాషాయకరణ వ్యతిరేకంగా విద్యా కార్పోరేట్ కారణకు వ్యతిరేకంగా ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ కు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఉద్యమిస్తుందని తెలియజేసారు ఘనమైన చరిత్ర కలిగిన విద్యార్థి సంఘంలో విద్యార్థులు చేరాలని పిలుపునిచ్చారు. తదనంతరం గౌతమి ఒకేషనల్ జూనియర్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎద్దు కార్తీక్ మండల కన్వీనర్ యాసిన్ తేజ శ్రావణి శివాని అభినవ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి నృసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**- పూర్ణకుంభ స్వాగతం పలికిన వేదపండితులు...**







**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ..విష్ణు పుష్కరిణిలో స్నాన సంకల్పం చేసిన గవర్నర్ అనంతరం స్వామివారి అఖండ దీపారాధన పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హన్మంత రావు,ఆలయ ఈఓ భాస్కరరావు సమక్షంలో ప్రధానార్చకులు, వేదపండితలచే మహాద్వారం వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.. స్వామివారి ధ్వజ స్థంభమును దర్శించుకుని అంతరాలయంలో అర్చనాది పూజాలు నిర్వహించారు. దర్శనానంతరం వేదమంత్రాలతో వేదశీర్వచనం చేశారు పండితులు..దేవాదాయ శాఖా కమిషనర్ ఎం హన్మంత రావు శాలువాతో గవర్నర్ ని సత్కరించారు.ఆలయ ఈఓ భాస్కరరావు శ్రీ స్వామివారి మెమొంటో అందజేశారు. అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.ఈ ఆలయ సందర్శన వలన పూర్తి ఆధ్యాత్మిక అనుభూతి చెందినానని. దేశములోనే ప్రముఖ ఆలయముగా ఆధ్యాత్మికతను సంతరించుకున్నదని ఆలయ నిర్వహణ తీరు ఎంతో ప్రశంశనీయమని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో ప్రభుత్వవిప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేషం ఐ.ఎ.ఎస్ . జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే మరియు రాజేశ్ చంద్ర డి.సి.పి పాల్గొన్నారు.

## కెసిఆర్ చెప్పినట్టే కడిగిన ముత్యంలా బయటికి వచ్చిన ఎమ్మెల్సీ కవిత : కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఎమ్మెల్సీ కవితకి అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మొదటగా సుప్రీంకోర్టు న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని నిజాన్ని నాలుగు గోడల మధ్యలో దాయలేమన్నారు. ఏ ఆధారాలు చూపకుండా అక్రమంగా 166 రోజులు జైల్లో కవిత ను పెట్టడం చాలా బాధాకరమైన విషయమని రాజకీయ ప్రేరేపిత కేసుల్లో ఆఖరికి న్యాయమే గెలిచిందన్నారు.రాజకీయ కక్షతో కవితను జైలుకు పంపించామని శునకానందం పొందిన వాళ్లకు ఇది చెంపపెట్టులాంటిదాన్నారు. ఐదు నెలల కాలంలో 11 కిలోల బరువు తగ్గి మూడుసార్లు అస్వస్థకు గురైన తలవంచని యోధురాలు తను నమ్ముకున్న లక్ష్యం కోసం ఎంత కష్టమైనా భరించింది తప్ప చేయని తప్పుకు కాంప్రమైజ్ అవ్వలేదన్నారు. ఎమ్మెల్సీ కవిత కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం నిజంగా కూడా ఎంతో సంతోషకరమైన విషయంన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బొంతు శ్రీదేవి




**తెలంగాణవీణ/కాప్రా:** అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ , జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ సమక్షంలో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలిగా బొంతు శ్రీదేవి యాదవ్ గారిని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి మాట్లాడుతూ తనపై గురుతర బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్రం అంతట పర్యటించి పెద్దల అదేశాల మేరకు మహిళ విభాగం కమిటిలను పునః నిర్మిస్తామని తెలిపారు. యాదవ మహిళలను రాజకీయంగా, విద్య పరంగా చైతన్య పరుస్తానని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, బాల మల్లేష్ యాదవ్, కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ అధ్యక్షులు మైల్ కొల్ మహేందర్ యాదవ్, యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, విజయ్ యాదవ్, సంతోష్ యాదవ్, మహేందర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులుకు, ప్రధాన కార్యదర్శుల కు, సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో 26 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తన లక్ష్యమన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు ఇందుకోసం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాములు బైరు అనిల్, మల్లేష్ యాదవ్, నర్సింగ్ ,శ్రీరాముడు యాదవ్, మర్రి శీను, శంకర్ ,సతీష్ ,సూర్య ప్రకాష్ ,కావాలి శ్రీనివాస్, కృష్ణ యాదవ్, భాను ,బాచి తదితరులు పాల్గొన్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL



# ధోనీ, రోహిత్ కాదు.. టీమిండియా బెస్ట్ కెప్టెన్ అతనే: వెటరన్ స్పిన్నర్

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీపై వెటరన్ స్పిన్నర్ కర్ణ్ శర్మ ప్రశంసల జల్లు కురిపించాడు. టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా అత్యుత్తమ కెప్టెన్ విరాట్ కోహ్లీనే అని కొనియాడాడు.సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సారథ్యంలోనే టీమిండియా దూకుడు కనబర్చిందని, డ్రాల కోసం కాకుండా విజయం కోసం ఆడిందని గుర్తు చేసుకున్నాడు.విరాట్ కోహ్లీ సారథ్యంలో టీమిండియా ఎన్నో విజయాలు అందుకుంది. అతని కెప్టెన్సీలో 68 టెస్ట్‌లు ఆడిన టీమిండియా 40 విజయాలు అందుకుంది. కెప్టెన్‌గా కోహ్లీ దూకుడైన నిర్ణయాలతో జట్టుకు విజయాలు అందించాడు.2014-15 బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్ట్‌కు అప్పటి కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గాయంతో దూరమవ్వడంతో కోహ్లీ జట్టును నడిపించాడు. కెప్టెన్‌గా తొలి మ్యాచ్ అయినా కోహ్లీ ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్నాడని, ఆ మ్యాచ్‌తోనే టెస్ట్‌ల్లో అరంగేట్రం చేసిన స్పిన్నర్ కర్ణ్ శర్మ గుర్తు చేసుకున్నాడు.ఆ మ్యాచ్‌లో ఓడినా సరే విజయం కోసమే ఆడాలని కోహ్లీ చెప్పాడని, డ్రాలు వద్దని స్పష్టం చేశాడని కర్ణ్ శర్మ చెప్పుకొచ్చాడు.'ఆసీస్ గడ్డపై నా టెస్ట్ అరంగేట్రం చేయడం నాకు ప్రత్యేకం. చాలా తక్కువ మందికి ఇలాంటి అవకాశం లభిస్తోంది. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం చాలా బాగుంది. ఆ సమయంలో రవిశాస్త్రి కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. ఆ మ్యాచ్ ఛేజింగ్‌లో మేం 300 ప్లస్ రన్స్ చేశాం. ఈ లక్ష్యాన్ని చేధించబోతున్నామని కెప్టెన్ విరాట్ కోహ్లీ మాతో అన్నాడు. అతని మాటలు ఆటగాళ్లలో సానుకూల దృక్పథాన్ని కలిగించాయి. ఒక్కో కెప్టెన్ ఒక్కో విధానాన్ని అనుసరిస్తారు.300కి పైగా రన్స్ ఛేజింగ్ చేస్తున్నామని కోహ్లీ చెప్పాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఈ లక్ష్యాన్ని చేధించడం చాలా కష్టం. కానీ.. కోహ్లీ మాటలు డ్రెస్సింగ్ రూమ్‌లోని ఆటగాళ్లలో ఉత్సాహాన్ని నింపాయి'అని కర్ణ్ శర్మ ఆనాటి సంగతులను మరోసారి గుర్తు చేసుకున్నాడు.అడిలైడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్‌కు ఆసీస్ 364 లక్ష్యాన్ని నిర్దేశించగా.. 48 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో 115, 141 శతకాలతో రాణించాడు.

# శ్రేయస్ అయ్యర్ బౌలింగ్.. భారీ సిక్సర్ బాదిన బ్యాటర్

టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ బౌలర్ అవతారమెత్తాడు. బుచ్చిబాబు టోర్నమెంట్లో తన బౌలింగ్ నైపుణ్యాలు ప్రదర్శించే ప్రయత్నం చేశాడు. తన సహజశైలికి విరుద్ధంగా..వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ మాదిరి బౌల్ చేయబోయి ప్రత్యర్థి జట్టు బ్యాటర్‌కు దొరికిపోయాడు.కాగా దులీప్ ట్రోఫీ-2024కు ముందు భారత క్రికెటర్లు.. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్(టీఎన్‌సీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుచ్చిబాబు రెడ్‌బాల్ టోర్నీలో ఆడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శ్రేయస్ అయ్యర్ సొంత జట్టు ముంబైకి ఆడుతున్నాడు. ఈ క్రమంలో టీఎన్‌సీఏ ఎలెవన్ జట్టుతో మంగళవారం ముంబై మ్యాచ్ మొదలైంది.సునీల్ నరైన్‌ను అనుసరించబోయి..తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీఎన్‌సీఏ తొలిరోజు ఆట పూర్తయ్యేసరికి(90 ఓవర్లు) ఐదు వికెట్ల నష్టానికి 294 పరుగులు చేసింది. అయితే, ఆట ముగియడానికి ఒక్క ఓవర్ మిగిలి ఉన్న ఉన్న తరుణంలో శ్రేయస్ అ?య్యర్ బంతితో రంగంలోకి దిగాడు. తొంభైవ ఓవర్లో బాల్ చేతబట్టిన ఈ పార్ట్‌టైమ్ స్పిన్నర్ సునీల్ నరైన్ శైలిని అనుసరించబోయాడు. అయితే, క్రీజులో ఉన్న తమిళనాడు బ్యాటర్ సోను యాదవ్ భారీ సిక్సర్‌తో అయ్యర్‌కు చేదు అనుభవం మిగిల్చాడు.ఇండియా-డి జట్టుకు కెప్టెన్‌గా మొత్తంగా అయ్యర్ ఓవర్లో టీఎన్‌సీఏ ఏడు పరుగులు రాబట్టింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాగా ఈ టోర్నీ అనంతరం



సెప్టెంబరు 5 నుంచి మొదలుకానున్న దులీప్ ట్రోఫీలో అయ్యర్ ఆడనున్నాడు. ఇండియా-డి జట్టుకు అతడు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.కాగా స్పెషలిస్టు బ్యాటర్ అయిన శ్రేయస్ అయ్యర్ రైటార్మ్ లెగ్‌బ్రేక్ స్పిన్ బౌలింగ్ చేయగలడు. ఇక విండీస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ రైటార్మ్ ఆఫ్‌బ్రేక్ స్పిన్నర్. వీరిద్దరు ఐపీఎల్ ఫ్రాంఛైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌లో సహచర ఆటగాళ్లు. ఈ ఏడాది అయ్యర్ సారథ్యంలోని కోల్‌కతా చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే.



# మూడేళ్ల తర్వాత.. ఇంగ్లండ్ పేసర్‌కు తొలి ఛాన్స్

శ్రీలంకతో రెండో టెస్టుకు ఇంగ్లండ్ బోర్డు తమ తుదిజట్టును ప్రకటించింది. తొలి మ్యాచ్‌లో ఆడిన జట్టులో ఒక మార్పుతో లార్డ్స్‌లో బరిలోకి దిగనున్నట్లు తెలిపింది.పేసర్ మార్క్‌వుడ్ స్థానాన్ని ఓలీ స్టోన్‌తో భర్తీ చేసినట్లు వెల్లడించింది. కాగా 2021లో చివరగా ఇంగ్లండ్ తరఫున టెస్టు ఆడిన ఓలీ స్టోన్.. మూడేళ్ల తర్వాత పునరాగమనం చేయనుండటం విశేషం.లంకతో తొలి టెస్టులో మార్క్‌వుడ్ గాయపడిన విషయం తెలిసిందే. మూడో రోజు ఆటలో భాగంగా కండరాల నొప్పితో విలవిల్లాడిన ఈ ఫాస్ట్‌బౌలర్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ క్రమంలో 20 ఏళ్ల పేసర్ జోష్ హల్‌ను అతడి స్థానంలో జట్టుకు ఎంపిక చేసిన ఇంగ్లండ్ బోర్డు.. హల్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. ఓలీ స్టోన్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం కల్పించింది.కాగా రైటార్మ్ పేసర్ అయిన 30 ఏళ్ల ఓలీ స్టోన్.. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇప్పటి వరకు ఇంగ్లండ్ తరఫున 3 టెస్టుల్లో 10, ఎనిమిది వన్డేల్లో 8 వికెట్లు తీశాడు. ఒకే ఒక్క టీ20 ఆడినా వికెట్ మాత్రం తీయలేకపోయాడు. ఇదిలా ఉంటే.. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా సొంతగడ్డపై శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతోంది.ఈ క్రమంలో మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. పర్యాటక లంక నుంచి గట్టి పోటీ ఎదురుకాగా.. ఇంగ్లండ్ వెటరన్ బ్యాటర్ జో రూట్(128 బంతుల్లో 62) పట్టుదలగా నిలబడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.ఇరు జట్ల మధ్య లండన్‌లో లార్డ్స్ మైదానంలో ఆగష్టు 29- సెప్టెంబరు 2 వరకు రెండో టెస్టుకు షెడ్యూల్ ఖరారైంది. ఇదిలా ఉంటే.. ఈ సిరీస్‌కు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ దూరం కాగా.. అతడి స్థానంలో ఓలీ పోప్ సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. అతడికి డిప్యూటీగా యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌ను ఎంపిక చేసింది ఇంగ్లండ్ బోర్డు.శ్రీలంకతో లండన్ వేదికగా రెండో టెస్టు ఇంగ్లండ్ తుదిజట్టులారెన్స్, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, మాథ్యూ పాట్స్, ఓలీ స్టోన్, షోయబ్ బషీర్.

# విద్యార్థికి సహాయం చేసిన పంత్.. గంటలోపే రిటర్న్!



**ఇంటర్నెట్ డెస్క్:** తన కాలేజీ ఫీజు కట్టడానికి ఎంతో కష్టపడుతున్నానని సాయం చేయాలంటూ ఓ విద్యార్థి భారత క్రికెటర్ రిషభ్ పంత్‌ని ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు.దీనికి పంత్ స్పందించిన తీరు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అయితే, ఆ విద్యార్థి పంత్ ఇచ్చిన డబ్బును తిరిగి చెల్లిస్తానని ప్రకటించడం కొసమెరుపు.కార్తికేయ మౌర్య అనే విద్యార్థి తన ఎక్స్ ఖాతాలో కెట్టో లింక్‌ను షేర్ చేసి పంత్ సాయం కోరాడు. "హలో.. నేను కార్తికేయ మౌర్య. చండీగఢ్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ చదువుతున్నా. నా కుటుంబంపై ఆధారపడకుండా ఎస్‌ఈవో స్పెషలిస్ట్‌గా పార్ట్‌టైం ఉద్యోగం చేస్తూ చదువు కొనసాగిస్తున్నా. గత కొన్ని నెలలుగా స్థిరమైన ఉపాధి లేక నా చదువు మధ్యలోనే ఆగిపోయింది. మీ సాయం నా జీవితాన్ని మార్చగలదు" అంటూ అతడు పెట్టిన పోస్ట్‌కు పంత్ స్పందించాడు. ఆ విద్యార్థికి సాయం చేశాడు. 'మీ కలలను నేరవేర్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉండండి. దేవుడు మంచి ప్రణాళికలు సిద్ధం చేసే ఉంటాడు' అంటూ పంత్ రీపోస్ట్ చేశాడు.ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో పలువురు నెటిజన్లు ఆ విద్యార్థిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జాతీయ స్థాయి ఆటగాడిని మోసం చేయడానికి సిగ్గు లేదా?' అంటూ అతడిపై కొందరు ట్రోల్ చేశారు. దీనికి స్పందించిన సదరు విద్యార్థి.. 'ఇంత ద్వేషాన్ని భరించలేను. కెట్టోలో రిఫండ్ చేసే అవకాశం లేదు. వాళ్లకు మెయిల్ చేశాను. అనుమతి రాగానే ఆ డబ్బును తిరిగి ఇచ్చేస్తాను. క్షమించండి!' అని 'ఎక్స్' వేదికగా పోస్టు చేయడం గమనార్హం.

# మూడేండ్ల నిరీక్షణకు తెర.. వుడ్ స్థానంలో అతడే



ఓల్ట్ ట్రఫోర్డ్ టెస్టులో జయభేరి మోగించిన ఇంగ్లండ్ సిరీస్‌పై కన్నేసింది. ఆగస్టు 29న మొదలయ్యే రెండో టెస్టులో విజయమే లక్ష్యంగా ఓలీ పోప్ సేన బరిలోకి దిగనుంది.అందుకని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు 11 మందితో కూడిన తుది స్క్వాడ్‌ను ప్రకటించింది. తొలి టెస్టు సమయంలో గాయపడిన పేసర్ మార్క్ వుడ్ స్థానంలో స్పీడ్‌స్టర్ ఓలీ స్టోన్‌ను సెలెక్టర్లు ఎంపిక చేశారు.మూడేండ్ల నిరీక్షణ తర్వాత స్టోన్ మళ్లీ ఇంగ్లండ్ తరఫున తొలి టెస్టు ఆడనున్నాడు. అతడు చివరిసారిగా 2021 జూన్‌లో టెస్టు మ్యాచ్ ఆడాడు. ఇప్పటివరకూ ఇంగ్లండ్ తరఫున స్టోన్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు. 19.40 సగటుతో 10 వికెట్లు పడగొట్టాడు.ఇంగ్లండ్ తుది జట్టు : బెన్ డకెట్, డాన్ లారెన్స్, ఓలీ పోప్(కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, మాథ్యూ పాట్స్, ఓలీ స్టోన్, షోయబ్ బషీర్.తొలి టెస్టులో గాయపడిన ఇంగ్లండ్ స్టార్ పేసర్ మార్క్ వుడ్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో, అతడి స్థానంలో మొదట లెఫ్ట్ ఆర్మ్ పేసర్ జోష్ హల్‌ను ఇంగ్లండ్ సెలెక్టర్లు ఎంపిక చేశారు. అయితే.. మరో రెండు రోజుల్లో లార్డ్స్‌లో రెండో టెస్టు మ్యాచ్ అనగా అనూహ్యంగా ఓలీ స్టోన్ పేరు తెరపైకి వచ్చింది.



# అంతర్జాతీయ క్రికెట్ మండలి కొత్త ఛైర్మన్‌గా జై షా..

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) కొత్త ఛైర్మన్‌గా బిసిసిఐ కార్యదర్శి జై షా నియమితులయ్యారు. గ్రెగ్ బార్క్లే తర్వాత జై షా బాధ్యతలు చేపట్టనున్నారు.బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న ఆయన.. ఐసీసీ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగ్‌మోహన్ దాల్మియా (అధ్యక్షుడు), శరద్ పవార్, ఎన్ శ్రీనివాసన్, షాహంక్ మనోహర్ తర్వాత క్రికెట్ గ్లోబల్ గవర్నింగ్ అథారిటీకి నాయకత్వం వహించిన ఐదవ భారతీయుడిగా షా నిలిచారు. 34 ఏళ్ల వయసులో ఐసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడిగా షా నిలిచారు. గ్రెగ్ బార్క్లే పదవీకాలం నవంబర్ 30తో ముగుస్తుంది.. కావున, జై షా డిసెంబర్ 1న బాధ్యతలు చేపట్టనున్నారు.. అంతకు ముందు, గ్రెగ్ బార్క్లే 2020లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2022లో మళ్లీ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన పదవీకాలం ముగుస్తున్నందున ఈసారి ఎన్నికలను నిర్వహించారు.ప్రస్తుత ఛైర్మన్ గ్రెగ్ బార్ క్లే మూడోసారి బరిలో ఉండకూడదని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు.. అయితే.. ఛైర్మన్ పదవి కోసం నామినేషన్ల గడవు ముగిసింది.. ఛైర్మన్ పదవికి ఏకైక నామినీగా జై షా నిలవడంతో.. ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఐసీసీ ప్రకటించింది. అయితే.. క్రికెట్ ను మరింత విస్తృతం చేసేందుకు .. అన్ని దేశాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు జైషా ప్రకటించారు.

# పాకిస్థాన్‌లో ఆడాలని ఉంది: కుల్దీప్ యాదవ్

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అనుమతిస్తే పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతామని టీమిండియా వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అన్నాడు.వచ్చే ఏడాది ఫిబ్రవరి ఈ టోర్నీ జరగనుండగా.. తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ కోరుతోంది. తమ ఆటగాళ్లకు అక్కడ భద్రత ఉండదని, పాకిస్థాన్‌లో పర్యటించమని స్పష్టం చేసింది.మరోవైపు పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత ప్రభుత్వం కూడా అనుమతిచ్చే అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో పాకిస్థాన్‌లో ఆడాలని ఉందని కుల్దీప్ యాదవ్ చెప్పడం చర్చనీయాంశమైంది. 'క్రికెటర్లుగా మమ్మల్ని ఎక్కడికి పంపినా వెళ్లి ఆడటానికి సిద్ధంగా ఉంటాం. అది మా బాధ్యత. ఇంతకు ముందెన్నడూ పాకిస్థాన్ వెళ్లి ఆడలేదు. అవకాశం వస్తే మాత్రం తప్పకుండా వెళ్లి ఆడుతాను.'అని కుల్దీప్ యాదవ్ ఓ ఈవెంట్‌లో చెప్పుకొచ్చాడు.మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీని రీషెడ్యూల్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఖండించింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పీసీబీ కరాచీ, గడాఫీ, రావల్పిండి స్టేడియాలను ఆధునీకరిస్తోంది. ఈ క్రమంలో టోర్నీని రీషెడ్యూల్ చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. అయితే ఈ వార్తలను పీసీబీ ఛైర్మన్ నఖ్వీ ఖండించాడు. షెడ్యూల్ ప్రకారం ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగుతుందన్నారు.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# సీక్వెల్‌కు ఈగ ఉంటే చాలు

**- నానితో దర్శకుడు రాజమౌళి సరదా కామెంట్**



విజువల్ వండర్ అనే పదానికి టాలీవుడ్‌లో అసలైన అర్థం చెప్పిన చిత్రం 'ఈగ'.. పెద్ద హీరోలతోనే కాదు.. చిన్న ఈగతోనూ సినిమా తీసి బాక్సాఫీసు దగ్గర రికార్డులు సృష్టించొచ్చని నిరూపించారు దర్శకుడు రాజమౌళి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ గురించి నాని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. రాజమౌళికి తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను పంచుకున్నారు. 'నేను విజయేంద్ర ప్రసాద్ సర్‌ని ఎప్పుడూ 'ఈగ' సీక్వెల్ గురించి అడగలేదు. కానీ, రాజమౌళితో దీని గురించి సరదాగా చర్చించాను. 'ఈగ 2' చేస్తానన్నారు కదా.. ఇది ఎప్పుడు మొదలుపెడదామని అడిగాను. అప్పుడు దానికి ఆయన.. 'మేము ఈగ 2' చేసినా నీతో అవసరం లేదు. ఈగ ఉంటే చాలు. అదే సీక్వెల్‌లో తిరిగి వస్తుంది' అని చెప్పారు. 'ఈగ' సినిమా చేయాలనే ఆలోచన రావడమే చాలా గొప్ప విషయం. రాజమౌళి ధైర్యానికి మెచ్చుకోవాల్సిందే. ఆయనకు దీని సీక్వెల్ గురించి ఆలోచన వచ్చినప్పుడు కచ్చితంగా ఆ పనులు ప్రారంభిస్తారని నేను అనుకుంటున్నా. అదే జరిగితే మరో అద్భుతమైన చిత్రంతో ప్రపంచాన్ని ఆకర్షిస్తారు' అంటూ దర్శకధీరుడిపై ప్రశంసలు కురిపించారు. నాని, సమంత ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'ఈగ' బాక్సాఫీసు వద్ద ఘన విజయం అందుకుంది. సుదీప్ విలనిజం ఎంతగానో ఆకట్టుకుంది. 2012లో విడుదలైన ఈ సినిమా 2 జాతీయ అవార్డులు, 3 సైమా అవార్డులు, 5 సౌత్ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నాని 'సరిపోదా శనివారం' అంటూ సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బాలీవుడ్ నుంచి శోభితకు ప్రత్యేక సాంగ్ ఆఫర్

## - వెడ్డింగ్ ఫిక్స్‌తో.. అంగీకరిస్తుందా ..అన్న చర్చ


మరో కొద్ది రోజుల్లో బాలీవుడ్ బ్యూటీ, తెలుగు సోయగం శోభిత దూళిపాళ్ల అక్కినేని వారి ఇంట అడుగుపెట్టబోతున్నది.ఇప్పటికే ఎంగేజ్‌మెంట్ పూర్తి చేసుకున్న నాగ చైతన్య, శోభిత జంట మరో రెండు మూడు నెలల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం తమ సినిమా షూటింగ్‌లను కానిచ్చేస్తున్నారు. నాగ చైతన్య తండేల్ సినిమా షూటింగ్ బిజీలో ఉండగా శోభిత సితార అనే ఓ హిందీ చిత్రంలో నటిస్తోంది. అయితే తాజాగా శోభితకు బాలీవుడ్ ప్రొడక్షన్ హౌజ్ నుంచి ఓ బంఫరాఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. షారుఖ్‌ఖాన్, రణ్ వీర్ సింగ్ వంటి అగ్ర హీరోలు నటిస్తున్న డాన్3 సినిమాలో ఓ ప్రత్యేక పాట కోసం మూవీ మేకర్స్ శోభితను సంప్రదించినట్లు బాలీవుడ్ కోడై కూస్తోంది ఈ విషయమై ఇప్పటికే ఆమెతో చర్చలు కూడా ముగిసినట్లు తెలుస్తోంది. అయితే శోభిత ఇప్పటి వరకు తన సినీ కెరీర్‌లో ఒక్క ఐటెం సాంగ్ కూడా చేయలేదు. ఈమధ్యే నాగ చైతన్యతో పెళ్లికి సిద్ధమైన శోభిత మరి ఈ ఐటం సాంగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా, ఇస్తుందా అనే విషయం తెలియాల్సి ఉంది. మరి కోద్ది రోజుల్లో అధికార ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇదిలాఉండగా గతంలో నాగ చైతన్య, సమంత పెళ్లి తరువాత అక్కినేని ఫ్యామిలీ ఆమె కెరీర్ విషయంలో ఫుల్ ఫ్రీడమ్ ఇవ్వగా నాగ చైతన్య సమంతను బాగా ప్రోత్సహించాడు. ఆ క్రమంలో సమంత ఒకటి రెండు బోల్డ్ రోల్స్ చేసింది. దీంతో అవే వారి మధ్య విభేదాలకు కారణమనే ప్రచారం కూడా నడిచింది. ముఖ్యంగా ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ వారి విడాకులకు ప్రధాన కారణమన్న వార్తలు కూడా అప్పట్లో బాగా హల్‌చల్ చేశాయి. అదే నిజమన్నట్లుగా చైతన్యతో కలిసి విడాకుల ప్రకటన జరిగిన నెలలోపే పుష్ప సినిమాలో సమంత గాటు ఐటెం సాంగ్ కూడా చేసింది.అదంతా ఇప్పుడు గతం అనుకుంటే కొద్దిరోజుల క్రితమే నాగచైతన్య ,శోభిత ల ఎంగేజ్మెంట్ జరగగా రాజస్థాన్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ కు ప్లానింగ్ జరుగుతున్నట్లుగా సమాచారం. మరి ఈ పెళ్లయ్యాక అక్కినేని ఫ్యామిలీ సమంతకు ఇచ్చినట్టుగానే శోభిత సినిమాల్లో నటించడానికి ఒప్పుకుంటారా అనేది వంద డాలర్ల ప్రశ్నలా ఉంది. ఎదయితే సమంత చైతన్య విడాకుల విషయంలో ప్రముఖంగా వినిపించిన బోల్డ్ రోల్స్‌ను శోభితా తన కెరీర్ ముందు నుంచి పోషిస్తూ



మంచి పేరు తెచ్చుకుంది. మరి ఇప్పుడు దర్శకుడు ఫరాన్ అక్తర్ డాన్ 3 సినిమాలో ఐటం సాంగ్ ఆఫర్ ఇచ్చారని తెలుస్తోంది. మరీ ఈ ఛాన్స్ ను శోభితా ఉపయోగించుకుంటుందా.. శోభితకు ఫ్యామిలీ నుంచి సపోర్ట్ లభిస్తుందా అనే ఆసక్తికరమైన చర్చ సోషల్ మీడియాలో తెగ నడుస్తోంది.

# నా జర్నీ ఇప్పుడే మొదలయ్యింది

**- మిస్టర్ బచ్చన్ బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే**




కొన్ని రోజులుగా నెట్టింట మార్మోగుతున్న పేరు భాగ్య శ్రీ బోర్సే .ఇటీవలే మాస్ రవితేజ-హరీష్ శంకర్‌కాంబినేషన్‌లో వచ్చిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. సినిమా విడుదల కాకముందే ఏదో ఒక స్టిల్‌తో నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. సినిమా హిట్టా.. ఫట్టా అనేది పక్కన పెడితే.. తెలుగులో ఇది మొదటి సినిమా కాబట్టి నటిగా తన ఫీలింగ్‌ను అందరితో షేర్ చేసింది. మీ అమ్మాయిపై మీరంతా చూపిస్తున్న ప్రేమ ఊహించలేనిది. నా ప్రయాణం కేవలం ఇప్పుడే మొదలైంది. నా నెక్ట్స్ చాప్టర్‌ను మీతో పంచుకునేందుకు వేచి ఉండలేకపోతున్నా.. అంటూ సోషల్ మీడియాలో రాసుకొచ్చింది భాగ్య శ్రీ బోర్సే.మొత్తానికి భాగ్య శ్రీ బోర్సే సక్సెస్‌ఫుల్‌గా జర్నీ సాగించాలంటే హిట్టు, ఫ్లాపులను ఒకేలా స్వీకరించాలంటూ చెప్పకనే చెబుతోంది. ఈ భామ ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ 12 చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న చిత్రంలో కూడా ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. వీటిపై క్లారిటీ రావాల్సి ఉంది.







# ఓటీటీలో హెబ్బా పటేల్ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సందడి

కుమారి 21ఎఫ్ ఫేం హెబ్బా పటేల్, చైతన్యరావు కాంబినేషన్‌లో తెరకెక్కిన మూవీ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ . బాల రాజశేఖరుని రైటర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరించాడు. జూన్ 21న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం రెండు నెలల తర్వాత ఓటీటీ మూవీ లవర్స్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి (ఆగస్టు 27న)ఎంట్రీ ఇచ్చింది.హనీమూన్ ఎక్స్‌ప్రెస్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేమ, పెండ్లి, విడాకుల కాన్సెప్ట్‌తో యూత్‌ను ఆకట్టుకునేలా ఇంప్రెసివ్‌గా సాగుతూ ఓటీటీ లవర్స్ నుంచి మంచి మార్కులు కొట్టేస్తూ.. ట్రెండింగ్‌లో నిలుస్తోంది. మీరు ఈ సినిమాను థియేటర్‌లో మిస్సయ్యారా..? అయితే ఇంకేంటి ఓటీటీలో ఓ లుక్కేయండి మరి.ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ (యూఎస్ఏ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్య పాత్రలు పోషించారు. అరవింద్ కృష్ణ, అలీ, సురేఖ వాణి, రవి వర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. కళ్యాణిమాలిక్ సంగీతం అందించారు.










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written